

హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం**:

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు**:

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము**:

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

- మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు
- పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. గిద్యోను విజయము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

## అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయడానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2:   గిద్యోను విజయము

**న్యాయధిపతులు 7:1-22**

**ఉద్దేశము**: క్రైస్తవులకు ఎదురయ్యే పోరాటాలలో, గెలిచే శక్తి ని దేవుడు వారికి దయ చేస్తాడు అని బోధించుట.

**ముఖ్యాంశము**: మీరెప్పుడైనా మాట ఇచ్చి తప్పారా? మీరు ఇంకా చిన్న వయస్సులో ఉన్నారు, లైసెన్స్ లేదు కనుక మోటార్ సైకిల్ నడపవద్దు అని మీ తల్లిదండ్రులు చెప్తారు. మీకు ప్రమాదం జరగకూడదు అని అలా చెప్తుంటారు. మీరు వారి మాటలకు అంగీకరించి మోటార్ సైకిల్ నడిపించను అని మాట కూడా ఇచ్చి ఉండవచ్చు. కానీ మీ తల్లి-దండ్రులు బయటకు వెళ్ళినప్పుడు మీరు బైక్ తీసుకొని మీ స్నేహితుని దగ్గరకు వెళ్లి వస్తుంటే జారిపడి దెబ్బలు తగిలాయి అనుకోండి. మీ తల్లిదండ్రులు వచ్చి మీ దెబ్బలు చూచి, వారి మాటలు విననందుకు తప్పకుండా కోపపడతారు కదూ. మీ మంచి కోసం చెప్పిన మాటలు విననందుకు వారు ఎంతో బాధపడతారు కూడా.

**గతవారము**: ఇశ్రాయేలీయులు దేవుని మరచి కనాను దేశపు దేవతలను పూజించిన యెడల వారిని శిక్షిస్తాను అని యెహోషువ ద్వారా దేవుడు హెచ్చరించాడు. అప్పుడు ఇశ్రాయేలీయులు ఇచ్చిన సమాధానము గుర్తుందా? మేము ప్రభువునే సేవిస్తాము ఆయనే మా దేవుడు అని చెప్పారు. కానీ యెహోషువ, ఇశ్రాయేలీయుల పెద్దలు మరణించిన తర్వాత వారు తమ ప్రమాణమును నిర్లక్ష్య పెట్టి తమ దేవునికి దూరమయ్యారు. కనాను వారితో స్నేహం చేసుకుని వారి దేవతలను పూజించుట మొదలుపెట్టారు. వారు ఆ విధముగా చేస్తున్నందుకు దేవుడు వారిని ఎలా శిక్షించాడో తెలుసా? మిద్యానీయులను ప్రతి సంవత్సరము ఇశ్రాయేలీయుల మీదకు పంపి వారి పంటలను, పశువులను తీసుకొని పోవునట్లు చేశాడు. ఇశ్రాయేలీయులు కొండ గుహలలో దాగుకొనేవారు.

మిద్యానీయులు కలిగించిన బాధలు, శ్రమల వలన ఇశ్రాయేలీయులకు ఎంతో కష్టము కలిగింది. తినడానికి ఆహారము కూడా లేని పరిస్థితులు వారికి ఎదురయ్యాయి. అప్పుడు వారు తిరిగి తమ దేవునికి ప్రార్ధించసాగారు. తమ దేవుని మరచిపోయినందువలన ఆయన కోపముతో తమను శిక్షిస్తున్నాడు అని తెలుసుకున్నారు. వారు ఎలుగెత్తి మొఱ్ఱపెట్టగా దేవుడు వారిని క్షమించి గిద్యోనును వారికి న్యాయాధిపతిగా పంపాడు. దేవుడు గిద్యోనును పిలిచినప్పుడు అతడు గానుగ చాటున గోధుమలను శుభ్రము చేసుకుంటున్నాడు. మిద్యానీయులతో యుద్ధము చేసి వారిని జయించమని దేవుడు గిద్యోను కు చెప్పాడు. ముందుగా గిద్యోను తండ్రి నిలిపిన బయలు బలిపీఠమును, దేవత స్తంభమును పడద్రోయ మని దేవుడు చెప్పగా, దేవుని సహాయం వలన గిద్యోను వాటిని పడగొట్టాడు. దేవుని సూచక క్రియలను చూచుట ద్వారా విశ్వాసము కలిగి మిద్యానీయులతో యుద్ధానికి సిద్ధపడ్డాడు. దేవుడు గిద్యోను కు తోడుగా ఉండి మిద్యానీయులపై విజయము దయ చేయడం ఈ రోజు చూద్దాము.

**గిద్యోను సైన్యము**: గిద్యోను దూతలను పంపి ఇశ్రాయేలు వారినందరిని మిద్యానీయులపై యుద్ధము చేయుటకు తన దగ్గరకు పిలిపించాడు. గిద్యోనుతో కలిసి యుద్ధము చేయుటకు 32 వేల మంది వచ్చారు. ప్రభువు గిద్యోనుతో - "నీతో నున్న జనులు ఎక్కువమంది నేను వారి చేతికి మిద్యానీయులను అప్పగింప తగదు. ఇశ్రాయేలీయులు నా బాహు బలము నాకు రక్షణ కలుగ చేసెను అనుకొని నా మీద అతిశయించుదురేమో. కాబట్టి నీవు ఎవడు భయపడి వణకుచున్నాడో వాడు త్వరపడి గిలాదు కొండ విడిచి తిరిగి వెళ్ళవలెనని జనులు వినునట్లుగా ప్రకటించుము" అని చెప్తాడు. అప్పుడు వారిలో 22 వేల మంది తిరిగి వెళ్ళిపోగా పదివేల మంది మిగిలారు. అప్పుడు ప్రభువు మరల - "ఈ జనులు ఇంకను ఎక్కువమంది. నీళ్ల యొద్దకు వారిని దిగ జేయుము. కుక్క గతుకునట్లు తన నాలుకతో నీళ్లను గతికిన ప్రతి వానిని, త్రాగుటకు మోకాళ్లూని కృంగిన ప్రతి వానిని వేరువేరుగా ఉంచుము" అని ప్రభువు సెలవిచ్చాడు. చేతితో నోటి కందించుకొని త్రాగిన వారి లెక్క 300, మిగిలిన వారు నీళ్లు త్రాగుటకు మోకాళ్లు వంచారు. ఆ మూడు వందల మంది ద్వారా మిద్యానీయులను మీ కప్పగించి మిమ్మును రక్షిస్తాను అని దేవుడు చెప్పాడు. గిద్యోను 300 మంది సైనికులతో యుద్ధము చేయుటకు సిద్ధంగా ఉన్నాడు.

**గిద్యోనును దేవుడు బలపరచుట**: మిద్యానీయులు తమ గుడారములు వేసుకొని యెజ్రాయేలు మైదానములో వే-

లకొలది దండుగా దిగారు. గిద్యోను తన సైన్యముతో హరోదు బావి యొద్ద నిలుచుండి చూడగా లోయలో మిద్యా-నీయుల సైన్యము కనిపించింది. అంత గొప్ప సైన్యమును మూడు వందల మందితో జయించడం అసాధ్యము అని గిద్యోను అనుకొని ఉండవచ్చు. ఆ రాత్రి ప్రభువు గిద్యోనుతో - "నీవు లేచి దండు మీదికి పొమ్ము నీ చేతికి దానిని అప్పగించెదను. పోవుటకు నీకు భయమైన యెడల నీ పని వాడైన పూరాతో కూడా దండుకు దిగిపొమ్ము. వారు చెప్పుకొనుచున్నదానిని వినిన తరువాత ఆ దండు లోనికి దిగి పోవుటకు నీ చేతులు బలపరచు బడును" అని చెప్పాడు. గిద్యోనులో ఇంకను భయము పూర్తిగా తొలగిపోలేదు అని దేవునికి తెలుసు. గిద్యోను దేవుని మాట చొప్పున తన పని వానిని తీసుకుని మిద్యానీయుల దండు దగ్గరకు వెళ్లాడు. ఎవరూ వారిని చూడలేదు. గిద్యోను దండు లో ప్రవేశించినప్పుడు ఒకడు తాను కనిన కలను తన స్నేహితునికి వివరిస్తూ - "నేనొక కలగంటిని అదేమనగా యవల రొట్టె ఒకటి మిద్యానీయుల దండు లోనికి దొర్లి ఒక గుడారమునకు వచ్చి దానిని పడగొట్టి తలక్రిందు చేసినప్పుడు ఆ గుడారము పడిపోయెను" అని చెప్పాడు. అందుకు అతని స్నేహితుడు - "అది ఇశ్రాయేలీయుడైన యోవాషు కుమారుడగు గిద్యోను ఖడ్గమే కానీ మరేమీ కాదు. దేవుడు మిద్యానీయులను ఈ దండంతటిని అతని చేతికి అప్పగింప బోవుచున్నాడు" అని జవాబు చెప్పాడు. గిద్యోను వారి మాటలు విని ప్రభువుకు నమస్కారము చేసి తిరిగి ఇశ్రాయేలీయుల దండు లోనికి వెళ్ళి వారిని యుద్ధమునకు సిద్ధ పరచాడు.

**దేవుడు గిద్యోనుకు విజయము కలుగజేయుట**: గిద్యోను తన 300 మంది సైనికులను మూడు 3 గుంపులుగా చేసి ప్రతివాని చేతికి బూరను, వట్టి కుండను, ఆ కుండలో దివిటీలను ఇచ్చి తాను చేసినట్లుగా వారిని కూడా చేయమని చెప్పాడు. గిద్యోను నడి జామున 100 మందిని తీసుకొని మిద్యానీయుల దండు చిట్టచివరకు వెళ్ళాడు. తరువాత వారు బూరలను ఊది తమ చేతులల్లో ఉన్న కుండలను పగులగొట్టారు. ఆ మూడు గుంపుల వారు అదే విధముగా బూరలను ఊదుచు కుండలను పగులగొట్టి యెడమ చేతులతో దివిటీలను, కుడి చేతులలో బూరలను పట్టుకుని - "ప్రభువు ఖడ్గము గిద్యోను ఖడ్గము" అని కేకలు వేశారు. అర్ధరాత్రి నిశ్శబ్దంగా ఉన్న సమయములో ఇశ్రాయేలీయుల అరుపులు, బూర శబ్దములు విని మిద్యానీయులు భయముతో నిద్రలో నుండి లేచి పారిపోవుట మొదలుపెట్టారు. గిద్యోను సైన్యము కేకలు, కుండలు పగిలిన శబ్దం మిద్యానీయులకు భయాన్ని కలిగించాయి. వారు గుడారములలో నుండి బయటకు వచ్చినప్పుడు దివిటీలు చుట్టూ మండుతూ కనిపించాయి. నిద్రలో నుండి లేచిన మిద్యానీయులకు ఏమీ అర్థము కాలేదు. అప్పుడు ప్రభువు వారి దండులో ప్రతివాడు తన కత్తిని తన పొరుగు వాని మీద త్రిప్పునట్లు చేశాడు. దేవుడు వారికి గందరగోళం కలిగించగా వారు భయముతో తమ దేశం వైపు పరిగెత్తి పోయారు. గిద్యోను, అతని సైనికులు వారిని తరమసాగారు. మొదట తమ ఇండ్లకు తిరిగి వెళ్ళిన సైనికులు మిద్యానీయులకు ఎదురుగా వచ్చి వారిని పట్టుకున్నారు. మిద్యానీయులు చాలామంది చనిపోగా, వారి అధిపతులైన ఓరేబు జెయేబు అని వారిని కూడా చంపి వేశారు. కొన్ని గంటలలోనే యుద్ధము ముగిసిపోయింది. ఎంత అద్భుతమైన విజయం!

**సందేశము**: ఇశ్రాయేలీయులు ఎందుకు ఈ యుద్ధము చేయవలసి వచ్చింది? వారు దేవునికి అవిధేయులు అయినందున మిద్యానీయులు వారిని శ్రమ పెట్టారు. తమ కష్ట సమయములో వారు తమ పాపమును అంగీకరించి ప్రార్థించగా దేవుడు గిద్యోను ద్వారా వారికి విజయం కలుగ జేశాడు.

గిద్యోను మన వంటి సాధారణమైన వ్యక్తి కానీ ప్రభువు నందు విశ్వాసముంచాడు. తన వెంట సైనికులు ఉన్నప్పటికి యుద్ధము చేయుట తనకు సాధ్యం కాదని గిద్యోనుకు తెలుసు. గిద్యోను విజయానికి అతని విధేయత, విశ్వాసమే కారణము. దేవుని సహాయము వలననే తమకు విజయము కలుగుతుంది అని గిద్యోను విశ్వసించాడు.

దేవుని గొప్ప శక్తిని చూచిన ఇశ్రాయేలీయులు తిరిగి ఆయన యందు విశ్వాసముంచి కనాను దేవతలను పూజించుట మానివేశారు. నలుబది సంవత్సరములు దేవుని వెంబడిస్తూ నమ్మకముగా జీవించారు.

**అన్వయింపు**: మిద్యానీయులు మనకు శత్రువులు కాదు గాని, సాతాను మనకు శత్రువు. మనము ప్రభువును ప్రేమించటం, విధేయత చూపటం సాతానుకు ఇష్టము ఉండదు. ప్రభువైన యేసునందు విశ్వాసముంచి క్రైస్తవులుగా మారటం కూడా సాతానుకు ఇష్టం ఉండదు. మీరు దేవుని మాటలు వింటారా, లేదు సాతాను మాటలకు విధేయత చూపుతారా? ప్రభువు మనలను క్షమించిన తరువాత పరిశుద్ధాత్ముడు మన హృదయాలలో నివసిస్తాడు.

క్రైస్తవ జీవితం ఒక యుద్ధము వంటిది. ప్రభువైన యేసు బైబిల్ లో చెప్పిన మాటలకు విధేయత చూపాలని క్రైస్తవులు

ఆశిస్తారు. దేవుడు అసహ్యించుకొను వాటిని వదిలిపెట్టి, ఆయనకు ప్రీతికరమైన జీవితాన్ని జీవించాలని ఆశ పడతారు. కాని అది వారికి అసాధ్యమైన విషయము.యేసు - "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" అని చెప్పాడు. సాతానుకు వ్యతిరేకముగా మనము చేసే పోరాటములో దేవుడు మనకు తప్పక విజయము కలిగిస్తాడు.

**కంఠతవాక్యము**: ప్రభువు యొక్క మహా శక్తిని బట్టి ఆయనయందు బలవంతులై ఉండుడి (ఎఫెసి 6 :10).

# గిద్యోను యొక్క విజయం



# గిద్యోను యొక్క విజయం










కుండను కత్తిరించి,

ఆ ముక్కలను ఇక్కడ అతికించండి

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| భి | భ | ఆ | ఆ | ర | శ | ఛ | కుం | డ | లు | ర | భ | భ | ప | భి |
| ఆ | య | ఋ | ఆ | శ | ఢ | ర | ఢ | య | త | మి | త | ఋ | ఛ | ఆ |
| ఏ | పూ | రా | శ | ప | ఢ | ప | ఏ | భ | ఛ | డ | బే | ప | భి | ఛ |
| ఘ | ఆ | బే | ల్మె | హో | లా | ఛ | ఘ | హా | ప | త | త్షి | ఢ | ఏ | య |
| ఋ | ఏ | ఛ | ప | బూ | ర | లు | భి | రో | ప | లు | త్తా | ఘ | ఢ | శ |
| త | ఏ | ఢ | త | భి | ప | ఋ | ఘ | దు | ఆ | త | బ్బా | తు | త | ఛ |
| త | య | వ | లు | ఏ | త | ఋ | ఛ | ర | ర | సె | రే | రా | తు | ఛ |
| ర | శ | ప | య | ర | ర | ప | భి | యె | రు | బ్బ | య | లు | ప | త |
| స | ము | ద్ర | తీ | ర | ము | ఛ | ఘ | ఋ | య | కా | ఆ | ఛ | య | ఛ |
| ఋ | ఛ | ర | భ | ఛ | ప | శ | ఆ | ఘ | ది | వ | శ | ఛ | ర | శ |
| ఘ | ఆ | భి | త | ప | ఆ | భి | శ | భ | వి | లి | ఆ | ఏ | ఏ | ఛ |
| ఆ | ఛ | ఆ | ఢ | య | మో | రె | ఢ | భ | టీ | ఛ | ఢ | ర | శ | ఛ |
| శ | ర | ఢ | ప | ఏ | ఆ | భి | ప | ఛ | లు | శ | ఆ | య | శ | ఘ |
| య | ఢ | ఢ | ఢ | త | భి | ఢ | శ | భి | ఏ | శ | ఢ | శ | భి | ఏ |
| ఘ | త | భి | భి | త | ఋ | ఏ | ఆ | ఏ | ఛ | ఏ | ఏ | య | ఋ | ప |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. యెరుబ్బయలు
2. హరోదు
3. మోరె
4. పూరా
5. మిడతలు
6. సముద్రతీరము
7. యవలు
8. కుండలు
9. దివిటీలు
10. సెరేరాతు
11. తబ్బాతు
12. బేత్షిత్తా
13. ఆబేల్మెహోలా
14. బూరలు
15. కావలి